క్లుప్తంగా

యోగా కోచ్ సుగుణకు సన్మానం



వనపర్తి టౌన్: ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాలో నిర్వహించిన 4వ జాతీయ స్థాయి మహిళా యోగాసన చాంపియన్ షిప్ పోటీకి రాష్ట్ర టీంకు కోచ్‌గా వెళ్లిన దండు సుగుణను మంగళవారం మహిళా ఉద్యోగుల వేదిక కన్వీనర్ చెన్న పద్మ శాలువా, బొకే ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు కృషి చేయాలని, మహిళలకు అడ్డుకట్ట వేయకుండా వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పద్మావతి, నూర్జహాన్, అలివేలు, అనిత, శ్రీవాణి, శోభ, పద్మ, ఉమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పాపమ్మ(85) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న జేఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు పాపమ్మ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భరత్‌భూషణ్, జేఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజ్, భాస్కర్, చంద్రశేఖర్, వెంకటయ్య, రాజు, ప్రసాద్, శాంతిరాజు, ఆనందం, కుమర్మన్న తదితరులు ఉన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన



పెబ్బేరు రూరల్: మండలంలోని కొత్త సూగూరులోని రామేశ్వరాపురం శివారులో ఉపాధి హామీలో భాగంగా జరుగుతున్న చెరువు పూడికతీత పనులను ఎంపీడీఓ రవీంద్ర పరిశీలించారు. ఉపాధి పనులకు 71 మంది కూలీలు హాజరు కావడంతో వారికి నీడ షెడ్లు, తాగునీటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు చేసినట్లయితే ప్రతి ఒక్కరికీ రూ.272 కూలీ వస్తుందన్నారు. మండల వ్యాప్తంగా ఉపాధి పనులకు 1,542 మంది కూలీలు హాజరవుతున్నారని చెప్పారు. వేసవి కాలం కావడంతో రోడ్డు వెంబడి మొక్కలకు రెండు పూటల నీరందించి సంరక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, టీఏ నరసింహారెడ్డి, ఎఫ్ఏ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన



పెబ్బేరు రూరల్: మహాశివరాత్రి, మహిళా దినోత్సవం పురస్కరించుకొని విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో బిర్లా సైన్స్ సెంటర్ భాస్కర్ ఆడిటోరియంలో పెబ్బేరు పట్టణానికి చెందిన ఎస్వీఎస్ నర్తన సంకీర్తన అకాడమీ విద్యార్థులు రష్మిత, హిమజ, కె శ్రీనంద, జ్యోష్ణ, కావ్య, వర్షిణి, కావ్య కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం వారికి సర్టిఫికెట్లతో పాటు షీల్డ్‌ను ప్రముఖ నటి రాగిణి అందజేశారు. ఈ సందర్భంగా మ్యూజిక్, డాన్స్ అకాడమీ గురువు మల్లికార్జున్‌ను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు.

పేకాటరాయళ్ల అరెస్టు

పెబ్బేరు రూరల్: పేకాట ఆడుతున్న పలువురిని పోలీసులు పట్టుకున్న ఘటన బుధవారం మండలంలోని రాంపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు మండలంలోని రాంపూర్ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులకు సమాచారం వచ్చిందన్నారు. దీంతో స్థావరంపై దాడి చేయగా.. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.9,760 నగదు, 7 సెల్‌ఫోన్లు, 6 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పోషకహారంతోనే రక్తహీనత దూరం

పాన్‌గల్: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికహారం, చిరుధాన్యాలు తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉండటంతో పాటు రక్తహీనతకు దూరంగా ఉండొచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాహీన్ బేగం అన్నారు. మంగళవారం అన్నారం సెక్టార్ పరిధిలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.

పెబ్బేరు రూరల్: పోషణ పక్షం వారోత్సవాల సందర్భంగా మంగళవారం మండలంలోని గుమ్మడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చిరుధాన్యాలతో కూడిన పోషకపదార్థాలను ప్రదర్శించారు.సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాకేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలకు నీరందించండి


దంతనూరులో ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ కృష్ణయ్య

మదనాపురం: మండలంలోని దంతనూర్‌లో ఎండిపోయిన వరి పంటలను కాపాడాలని జెడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎండిన వరి పంటలను స్థానిక పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. కేసీఆర్ ప్రభుత్వంలో మండలంలో ఖరీఫ్‌లో 18 వేల ఎకరాలు సాగు చేసేవారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం మండలంలో 8వేల ఎకరాల్లోనే సాగు చేస్తే దాదాపుగా 2 వేల నుంచి 2,500 ఎకరాలలో పంటలు కరెంటు, నీళ్లు లేక ఎండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు సాగు చేసిన రైతులు అన్ని విధాలుగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచులు శ్రావణి, కురుమూర్తి, శివ శంకర్, ఆంజనేయులు, నెలివిడి తిరుపతయ్య, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, యూత్ అధ్యక్షుడు రాజుకుమార్, దేశీ వెంకటేష్‌యాదవ్, బాలకృష్ణ, విష్ణు, శాంతమూర్తి తదితరులు ఉన్నారు.

తాగునీటి కోసం నిరసన



ఆత్మకూర్‌లో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ఆత్మకూర్: పట్టణంలోని పదో వార్డు వెంకటేశ్వరకాలనీలో పది హేను రోజులుగా తాగునీరు లేక అవస్థలు పడుతున్నామని కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈవిషయమై ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 48 గంటల్లోగా సమస్యను పరిష్కరించి తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామని కమిషనర్ నాగరాజు హామీనివ్వడంతో కాలనీ వాసులు శాంతించారు. కార్యక్రమంలో నవీద్, వాహిద్, బుచ్చిబాబు, మల్లికార్జున్, అన్వర్, మహిళలు ఉన్నారు.

గోపాల్‌పేట: రానున్న రోజుల్లో ఎండ తీవ్రతలు పెరిగే క్రమంలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అన్నారు. మంగళవారం వారు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్‌కు వినతిపత్రం అందించారు. కొన్ని గ్రామాల్లో తాగునీరు సరిగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, అవసరమైన చోట్ల బోర్లు వేయించి తాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. నాయకులు శ్రావణ్‌కుమార్, వడ్డెమాన్‌రవి, రాజేష్‌చారి, లాలునాయక్, పులేందర్, యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు మరమ్మతు

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వైరాలచెరువు అలుగులో ఉన్న బోరులో అదనపు పైపులు దించారు. భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో బోరులో మరింత లోతుకు మోటార్లు బిగించామని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని ప్రత్యేకాధికారి శ్రీరాంరెడ్డి తెలిపారు. ఈ నిధులతో గ్రామంలో ఉన్న అన్ని బోర్లకు మోటార్లను బిగించి ప్రజలు తాగునీటి అవసరాలను తీర్చుతామన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ జయమ్మ, శ్రీశైలం, రఘుగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, నరేష్, రాములు, నరేష్, దశరథం తదితరులు పాల్గొన్నారు.


గోపాల్‌పేటలో..


పామిరెడ్డిపల్లిలో బోరు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

ఖాళీ పోస్టులను భర్తీ చేయండి


కమిషనర్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్న భవనకార్మిక సంఘం నాయకులు

అమరచింత: జిల్లాల పునర్విభజన జరిగిన తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ లేబర్ ఆఫీసులో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలంటూ రాష్ట్ర కార్మికశాఖ కమిషనర్‌కు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని మంగళవారం అందించారు. ఈమేరకు ఐఎఫ్‌టీయూ అనుబంధ సంస్థ అయిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ లేబర్ అధికారి లేనందున కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందలేకపోతున్నాయని, దీంతో దరఖాస్తు చేసుకున్న కార్మికులు జిల్లా లేబర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి దాపరించిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వనపర్తి జిల్లా లేబర్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి


కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి

ఖిల్లాఘనపురం: మండలంలోని మల్కిమియాన్‌పల్లి గ్రామ మత్స్యకారుల సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి పి. రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కొప్పెట సాయిలు, ఉపాధ్యక్షుడిగా చెన్నయ్య, కార్యదర్శిగా బిక్షపతిని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. అదేవిధంగా డైరెక్టర్లుగా కె. వెంకటేష్, ఎదిరె అంజనేయులు, కొప్పెట బాలయ్య, నవీన్, కంప్యూటర్ శ్రీనివాసులు, మద్దిలేటిని సభ్యులంతా ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతు గ్రామ మత్స్యకారుల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తానన్నారు.

నాగదేవతల ప్రతిష్ఠ మహోత్సవం


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఖిల్లాఘనపురం: మండలంలోని మామిడిమాడలో మంగళవారం నాగదేవతల ప్రతిష్ఠామహోత్సవం మంగళవారం ప్రారంభించారు. గ్రామంలోని శివరామాలయం వద్ద విగ్రహాల ప్రతిష్ఠ కోసం ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన, యాగశాల ప్రవేశం, అఖండదీపం, అభిషేకం, జలాధివాసం, దీక్షాహోమం, గణపతి హోమాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద అంకురారోపణ, వాస్తుమండల ఆరాధనము వాస్తు, సర్పసూక్త హోమాలు, ధాన్యాదివాసం, శయ్యాదివాసం తదితర పూజా కార్యక్రమాలు చేశారు. విగ్రహ దాతలు రంగారెడ్డి, శ్రీలత దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం విగ్రహప్రతిష్ఠ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పండితులు తెలిపారు.

కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే


సర్వే చేస్తున్న ఆశాలు

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కొనసాగుతున్నది. మంగళవారం మండల కేంద్రంతో పాటు కేతేపల్లిలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేశారు. శరీరంపై మొద్దుబారిన స్పర్శలేని మచ్చలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలని, రెండు వారాలకు మించి దగ్గు, దగ్గినప్పుడు తెమడ, రక్తం పడటం, స్వల్పకాలంలో బరువు తగ్గడం, సాయంత్రం వేళల్లో రోజు విడిచి రోజు జ్వరం రావడం, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు టీబీ వ్యాధి లక్షణాలు అని వివరించారు. ఈ లక్షణాలు ఉన్న వారు వైద్యాధికారిని సంప్రదించి తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

షాదీఖానాను వినియోగంలోకి తేవాలి

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని రాజపేట శివారులో ముస్లింల శుభకార్యాలు నిర్వహణ కోసం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మాజీ హోంమంత్రి మహమూద్ అలీ నిధుల నుంచి రూ.2కోట్లు, మరో రూ.80లక్షలు నిధులతో అత్యాధునిక హంగులతో షాదీఖానా నిర్మించారన్నారు. ఆ షాదీఖాన మాజీ మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవం చేసినా.. ప్రస్తుతం నిరుపయోగంగా ఉందని, ప్రస్తుత ప్రభుత్వం పార్టీలకు అతీతంగా షాదీఖానాను వాడుకలోకి తీసుకురావాలని బీఆర్ఎస్ పార్టీ ముస్లిం నాయకులు జహంగీర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మద్యం పట్టివేత

ఆత్మకూర్: అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. మంగళవారం ఆత్మకూర్‌లోని జూరాల ఎక్స్‌రోడ్‌లోని ఓషాపులో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం అందడంతో దాడులు నిర్వహించి రూ. 3,690 విలువ గల 21 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బెల్ట్ షాపుపై పోలీసుల దాడి

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో అక్రమంగా బెల్ట్‌లు షాపు నిర్వహిస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఓ షాపులో రూ.31వేల విలువ గల 51లీటర్ల మద్యం, మరో షాపులో రూ.11వేల విలువ గల 24లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

యువతి అదృశ్యం

ఖిల్లాఘనపురం: మండలంలోని సల్కెలాపురం గ్రామానికి చెందిన గొల్ల శిరీష కనిపించడం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీహరి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం సల్కెలాపురం గ్రామానికి చెందిన మేడమోని చెన్నయ్య కూతురు శిరీష మహబూబ్‌నగర్ ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతోంది. సోమవారం కళాశాలకు వెళ్తున్నట్లు ఇంటి వద్ద చెప్పి వెళ్లిన విద్యార్థిని తిరిగి రాలేదు. మంగళవారం ఉదయం బంధువులు, కళాశాల వద్ద వెతికినా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన శివ అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు విద్యార్థిని తండ్రి చెప్పినట్లు ఎస్ఐ చెప్పారు. ఈ విషయమై తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రికి వినతి

కొల్లాపూర్: ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం నియోజకవర్గ కేంద్రానికి చెందిన జర్నలిస్టులు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని బొంగరాలమిట్ట ప్రాంతంలో జర్నలిస్టుల కోసం జిల్లా కలెక్టర్ స్థలం కేటాయించారని వివరించారు. ఆ స్థలంలో జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు రాజుగౌడ్, వినోద్, పుల్లయ్య, సురేష్, శేఖర్, కర్నె వెంకటేష్, రాయుడు, చాంద్‌పాషా, ఎజాస్, కేశవులు, వెంకటేష్ చారి, వీరాచారి తదితరులు ఉన్నారు.

పాన్‌గల్ గ్రంథాలయం సందర్శన



పాన్‌గల్: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి మనోజ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి, పాఠకులకు అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, దినపత్రికలపై ఆరా తీశారు. ఇక్కడ పనిచేస్తున్న గ్రంథాలయ సహాయకుడు డిప్యూటేషన్‌పై జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తుండటంతో స్థానికంగా ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని అయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పాఠకులకు, యువతకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు ఎగ్బాల్ పాల్గొన్నారు.

సారా విక్రేతపై కేసు నమోదు

గోపాల్‌పేట: రేవల్లి మండల కేంద్రంలో సారా నిల్వ చేసి అమ్ముతున్నారనే సమాచారం మేరకు మంగళవారం పోలీసులు సోదాలు చేయగా ఓ మహిళ ఇంట్లో నాలుగు లీటర్ల సారా లభించింది. పట్టుబడిన సారా స్వాధీనం చేసుకుని మహిళపై కేసు నమోదు చేశామని రేవల్లి ఎస్ఐ తిరుపతిరెడ్డి తెలిపారు. మండలంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

నాణ్యమైన నిర్మాణాలకు భారతి సిమెంట్


మేస్త్రీలకు బహుమతులు అందజేస్తున్న భారతి సిమెంట్ టెక్నికల్ మేనేజర్, డీలర్

పాన్‌గల్: నాణ్యమైన నిర్మాణాలకు భారతి సిమెంటు పెట్టింది పేరు అని సంస్థ టెక్నికల్ మేనేజర్ సునీల్ అన్నారు. మంగళవారం రాత్రి పాన్‌గల్ మండలంలోని తెల్లరాళ్లపల్లిలో శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ఆధ్వర్యంలో మేస్త్రీలకు భారతి సిమెంటు సాంకేతిక ప్రమాణాలు వివరించారు. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి సిమెంట్ అల్ట్రా ఫాస్ట్‌తో నిర్మాణం వేగవంతంగా పూర్తవుతుందన్నారు. వినియోగదారులకు స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన సంస్థ ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయపడుతారని తెలిపారు. యాదాద్రి ఆలయం నిర్మాణానికి, ఆలేరు, వరంగల్ జాతీయ రహదారి, బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి భారతి సిమెంటు వాడటం చాలా గర్వకారణం అన్నారు. దీంతో పాటు మేస్త్రీలకు భారతి సిమెంటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించిందన్నారు. కంపెనీ తరపున మేస్త్రీలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఆఫీసర్ విజయబాబు, టెక్నికల్ ఆఫీసర్ నితీన్, డీలర్ కాకం రేవతిరమేష్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణకు కృషి


మాట్లాడుతున్న సోషల్ వర్కర్ నరేందర్

పాన్‌గల్: బాల్య వివాహాల నిరోధానికి, బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ నరేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని గోప్లాపూర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు నిర్వహించిన అవగాహన కల్పించారు. పిల్లల్లో లింగ భేదం లేకుండా అందరిని సమానంగా చదివించాలని, బాలల హక్కులను కాపాడాలని కోరారు. బాలల రక్షణ చట్టాలు, బాలల హక్కులు, బాల్య వివాహాల నిషేధ చట్టం 2016, బాలలపై లైగింక వేధింపుల నిరోధ చట్టం 2012, బాల కార్మిక నిషేధ చట్టం 2016, యువతపై మాదక ద్రవ్యాల ప్రభావం, మహిళలపై లైగింప వేధింపుల నిరోధం, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 112, 100 నెంబర్ల గురించి వివరించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం వర్కర్ నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, మహిళ సంఘం సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సురేష్ కుమార్

అమరచింత: ప్రస్తుత తరుణంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ కొందరు అమాయకుల నుంచి రూ.లక్షలు దోచుకోంటున్నారని, అలాంటి సైబర్ నేరగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సురేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సైబర్ నేరాలపై యువకులకు అవగాహన కల్పించారు. జిల్లాలోని పాన్‌గల్, వీపనగండ్ల మండలాల్లో కొత్తగా మేకప్ యాప్ పేరిట పలువురు మోసపోయారన్నారు. జిల్లా అంతటా ఇలాంటి యాప్ ఉచ్చులో ఎందరో పడ్డారని, అలాంటి ఘటనలు ఒకొక్కటిగా వెలుగు చూస్తున్నాయని తెలిపారు. ఉచితంగా ఎవరూ డబ్బులు ఇవ్వరని, మొదట ఉచ్చులోకి దింపి అనంతరం ఎక్కువ డబ్బులను దోచేస్తారని వివరించారు. ఇలాంటి వాటిని నమ్మవద్దని, ఫేక్ కాల్స్‌పై తమకు వెంటనే సమాచారం అదించాలని కోరారు. అదే విధంగా మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇవ్వరాదని, తమ తనిఖీలలో చిన్నారులు బైక్ నడుపుతూ పట్టుబడితే బైక్ యాజమానితో పాటు తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడి మోసపోవద్దని, ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

పెబ్బేరు రూరల్: గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి మండలంలోని దత్తాయిపల్లి, లింబ్యానాయక్‌తండాల్లో మంగళవారం ఆయన పర్యటిస్తూ సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో గ్రామంలో బావులు, బోర్లు ఎండిపోయి తాగడానికి నీరు లేదని, ఉపాధి కూలీలకు 7 వారాల నుంచి డబ్బులు రావడం లేదని ప్రజలు వారి దృష్టికి తీసుకొచ్చారు. కరువులో ప్రజల కడుపు నింపాలని, ఈ పరిస్థితుల్లో ప్రతి కుటుంబానికి 30 కేజీల బియ్యం, 20 కేజీల జొన్నలు, 10 కేజీల రాగులు, గోధుమలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. కనీసం గ్రామంలో ట్యాంకర్ల ద్వార నీటి సరఫరా చేయాలని, పశువులకు ఉచితంగా పశుగ్రాసం సరఫరా చేయాలన్నారు.

ఇసుక డంపులు సీజ్


డంపులను సీజ్ చేస్తున్న అధికారులు

ఆత్మకూర్: అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. మంగళవారం మండలంలోని పిన్నంచర్ల శివారులో అక్రమంగా ఇసుక డంపులను ఏర్పాటు చేసినట్లు సమాచారం అందడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయమ్మతో కలిసి దాడులు నిర్వహించి ఆరు డంపులను సీజ్ చేసినట్లు తెలిపారు. అల్లీపురం ఊకచెట్టు వాగు నుంచి ఎద్దుల బండ్లల్లో ఇసుకను గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడికి తరలించి డంపులుగా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసిందని, అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కంటి వైద్య శిబిరం



ఆత్మకూర్: పట్టణంలో మంగళవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైందని తిప్పడంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శరత్‌కుమార్ తెలిపారు. కందూరు రాంరెడ్డి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 50 మంది రోగులను పరీక్షించి 28 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేసి మహబూబ్‌నగర్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు హరినాథ్, హెల్త్‌సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ కలాంపాష, మహ్మద్‌ఖాజ, వైద్యసిబ్బంది ఉన్నారు.

ఇఫ్తార్ విందు

ఆత్మకూర్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు మంగళవారం రాత్రి స్థానిక మస్‌జిదే నూర్‌లో నాయీబ్రాహ్మణ సేవాసమితి, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్‌అలీమ్‌రశాది ప్రపంచశాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో బుచ్చిబాబు, మల్లికార్జున్, నవీద్, వాహీద్, మోసీన్, తౌఫీక్, పవన్, రాఘవేందర్, అనీల్, సాయి, శివ, తరుణ్, నరేందర్, అక్బర్, ముస్లిం పెద్దలు, దీక్షపరులు పాల్గొన్నారు.

